## భార్యాభర్తల వివాదంలో భర్తపై దాడి చేసిన ఎస్సైపై ఆగ్రహం వ్యక్తం చేసిన రజాక్



**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 17:** భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న వివాదంలో కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన ఎస్సై విచక్షణా రహితంగా భర్తపై దాడి చేయడం తీవ్ర ఆందోళనకరమని బెల్లంపల్లి బీఆర్ఎస్ యువజన నాయకుడు రజాక్ మండిపడ్డారు.గ్రామానికి వెళ్లి బాధితుడు కృష్ణయ్యను పరామర్శించిన ఆయన మాట్లాడుతూ "పోలీసు అధికారులు ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి, కౌన్సిలింగ్ పేరుతో దాడి చేయడం అమానుషం. ఈ ఘటన పోలీసులు విధులు నిర్వర్తించే తీరు పట్ల పెద్ద ప్రశ్నార్థకాన్ని మిగిల్చింది" అని వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు కృష్ణయ్యకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను ఆయన డిమాండ్ చేశారు. గ్రామస్థులు కూడా ఈ సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో పోలీసులు ప్రజలతో సవ్యంగా వ్యవహరించాలని కోరారు.

## వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 17)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా మెడికల్ కాలేజ్ 2005 బ్యాచ్ కి చెందిన వైద్య విద్యార్థులు 2010 లో వైద్య గర్జన ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. మరల ఆ జ్ఞాపకాలని గుర్తు చేస్తూ శనివారం హైదరాబాద్ లో 2005 బ్యాచ్ కి యూనియన్ సందర్భంగా డాక్టర్ దుర్గా కిరణ్ ఆధ్వర్యం లో ఉస్మానియా వైద్య కళాశాల లో వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బొంగు రమేష్ 2005 బ్యాచ్ వైద్య గర్జన ఉద్యమ నాయకులైన డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ వంశీకృష్ణ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆనాటి ఉద్యమ స్మృతులను వైద్య విద్యార్థులు గుర్తుచేసుకొని ఆనందంతో భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పలువురు వైద్య బృందం విద్యార్థులు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణం లో కూడా తామందరం ఉద్యమ స్ఫూర్తి తో పనిచేస్తామని ప్రతిన బూనారు.ఈ కార్యక్రమంలో 2005 బ్యాచ్ వైద్య విద్యార్థులు డాక్టర్ మంచాల సందీప్ కుమార్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నక్క శ్రీకాంత్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,డాక్టర్ పవన్ , డాక్టర్ వంశీకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు





**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 17)** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉట్ల కార్యక్రమం గ్రామ పెద్దలు, యాదవ సంఘం సోదరులు జరుపుకున్నారు. ఆదిత్యుని సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి వారికి శాస్త్రోక్తంగా ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 150 మందికి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అదిత్యుని మహేందర్ శర్మ,భాస్కర్ శర్మ, కిరణ్ శర్మ, మురళి శర్మ, భాస్కరా చారి, జగన్ చారి, శివర్ల రమేష్ యాదవ్, గునుకుల రమేష్,ఉప్పల యాదయ్య, గంట జగదీష్, కుందేల్ల చెన్నయ్య, మోర వెంకటరమణ, వనం మధు, పసునూరు వెంకటేష్, యాదవ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలతో బొగ్గు ఉత్పత్తి దెబ్బతిన్నది



**మంచిర్యాల జిల్లా.నేటిప్రభాతసూర్య.ఆగష్టు. 17:** శ్రీరాంపూర్ ఏరియాలో భారీ వర్షాలు బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపించాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన వర్షాల కారణంగా ఉపరితల గనుల్లో సుమారు 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.అధికారుల సమాచారం ప్రకారం, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో 7 వేల టన్నులు, ఇందారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి ప్రభావితమైంది. గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో యంత్రాల పని అంతరాయం కలిగిందని, దాంతో ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయిందని అధికారులు వెల్లడించారు.ఇంకా కొన్ని రోజులు వర్షపాతం కొనసాగితే ఉత్పత్తి పూర్తిస్థాయిలో పునరుద్ధరించడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని గనుల విభాగం అంచనా వేస్తోంది. వర్షాలు తగ్గిన తర్వాత నీటి పారుదల పనులు చేసి, యంత్రాలను సక్రమంగా అమర్చిన తర్వాతే ఉత్పత్తి తిరిగి ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. ఈ అంతరాయం వల్ల రోజువారీ బొగ్గు సరఫరాపై ప్రభావం పడే అవకాశముందని, ఇప్పటికే ఉన్న డిమాండ్‌ను తీర్చడంలో కష్టాలు ఎదురవవచ్చని సమాచారం. శ్రీరాంపూర్ ఏరియా గనులు తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు సరఫరాకు కీలకమైన ప్రాంతంగా ఉండటంతో, ఈ విఘాతం పరిశ్రమలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కొమురంభీం జిల్లా వాగుల్లో అక్రమ ఇసుక తవ్వకాలు .. ప్రజల్లో ఆందోళన





**కొమురంభీం జిల్లా , నేటిప్రభాతసూర్య, ఆగష్టు. 17:** పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్నాయి. రవాణా సౌకర్యాలు అంతరాయం కలిగిన ఈ పరిస్థితుల్లోనూ వాగులు, నదుల్లో అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో, కొంతమంది ప్రభావశీలుల సహకారంతో అక్రమంగా ఇసుకను తవ్వి లారీల్లో తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం, వర్షాలతో వాగులు ఉప్పొంగిపోతున్న వేళ ఇసుక తవ్వకాలు జరగడం పర్యావరణానికి ప్రమాదకరమని, పంటలకు కూడా నష్టం కలిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి ఆదాయం కోల్పోతుండడమే కాకుండా, స్థానిక రహదారులు మరింతగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఇక అధికారులు ఈ అంశంపై దృష్టి సారించినట్లు సమాచారం. అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ దందాను అరికట్టడానికి రెగ్యులర్ తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి మాత్రమే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు.

☞ ప్రజల అభిప్రాయం: "మా ప్రాంతంలో ఇసుక తవ్వకాలు అడ్డుకోవాలి. ఇలాగే కొనసాగితే వాగులు, రహదారులు దెబ్బతింటాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి"అనిగ్రామస్తులుస్పష్టం చేస్తున్నారు.

## అంగన్వాడీ టీచర్లపై పని భారంతో ఆగ్రహం .. ఖాళీల భర్తీ చేయాలని డిమాండ్

**మంచిర్యాల జిల్లా: నేటిప్రభాతసూర్య, ఆగష్టు. 17:** జిల్లాలో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ సెంటర్లలో పోస్టులను భర్తీ చేయకపోవడంతో పనిచేస్తున్న టీచర్లపై పని ఒత్తిడి పెరిగిపోతోంది. పైగా పాత మొబైళ్లతోనే పోషణ ట్రాకర్ యాప్‌లో ఈకేవైసీ, ఫోటో క్యాప్చర్, ఆధార్ లింక్ నమోదు వంటి సాంకేతిక పనులు చేయాల్సి రావడంతో సమస్యలు మరింత ముదిరాయి.

టీచర్లు చెబుతూ "లబ్ధిదారులందరి ఆధార్ లింక్ లేదు. చాలామంది గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉండరు. ఇలాంటి పరిస్థితుల్లో వివరాలు సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేయడం కష్టంగా మారింది" అని వాపోయారు.అదేవిధంగా, సెలవు దినాల్లో కూడా అప్‌డేట్ పనులు చేయాల్సి వస్తోందని, దీంతో కుటుంబ సభ్యులకు సమయం కేటాయించలేకపోతున్నామని తెలిపారు. "ఖాళీ పోస్టులు భర్తీ చేస్తే పని భారం తగ్గుతుంది. అలాగే పాత మొబైళ్ల స్థానంలో కొత్త స్మార్ట్‌ఫోన్లు ఇవ్వాలి. లేకపోతే పనులు సక్రమంగా సాగవు" అని వారు డిమాండ్ చేశారు.అంగన్వాడీ సేవలు గ్రామీణ గర్భిణీలు, తల్లులు, చిన్నారుల ఆరోగ్య




సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నందున, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సేవల నాణ్యత దెబ్బతింటుందని టీచర్లు హెచ్చరించారు.

## గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని విజ్ఞప్తి

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు 17:** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన గ్రామీణ వైద్యుల (ఆర్ ఎం పి, పి ఎం పి) రాష్ట్రస్థాయి సమావేశంలో అనుభవ వైద్యుల సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదాసు శంకరయ్య మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులపై జరుగుతున్న నిరంతర దాడులను తక్షణమే ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు."మాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా %-% ఉద్యమాల గడ్డ. మేము వెనక్కి తగ్గేది లేదు. పల్లెల్లో, అంచెల్లో వైద్యం అందిస్తున్న మమ్మల్ని రక్షించడం ప్రభుత్వం బాధ్యత. కానీ ఇటీవలి కాలంలో టీఎంసీ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఇవి కొనసాగితే మేము ప్రజలకు వైద్య సేవలు అందించలేకపోతున్నాం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శంకరయ్య గారు మరింతగా మాట్లాడుతూ పెద్దలు ఏ విధంగా వైద్యాన్ని అభ్యసించాలో, ఆ విధంగానే మేము ప్రజలకు సేవలు అందిస్తున్నాం.అత్యవసర సమయంలో గ్రామాల్లో మొదటగా చేరుకునేది మా లాంటి గ్రామీణ వైద్యులే.కానీ ఇలాంటి దాడులు చేయడం వల్ల నిరపరాధ ప్రజలు తగిన సమయంలో వైద్య సహాయం పొందలేక ఇబ్బందులు పడుతున్నారు." అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అనుభవ వైద్యుల రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య. వారితో పాటు సంయుక్త కార్యదర్శి రంగు రవీందర్. మంచిర్యాల జిల్లా మాజీ ఉపాధ్యక్షులు. వి. సత్యనారాయణ. ఎన్.



లింగమూర్తి. బి. ప్రకాష్ రావు.. జై నూర్ గోపినాథ్. గిత్త గారు మన జిల్లా నుండి పాల్గొన్నారు.పలువురు గ్రామీణ వైద్యులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వమే తగిన విధంగా చట్టపరమైన రక్షణ కల్పించి, గ్రామీణ వైద్యులపై దాడులను కట్టడి చేయాలని తీర్మానం చేశారు.

## హమాలీ కార్మికులకు హెల్పర్ బోర్డు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి



**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 17)** రైస్ మిల్లు హమాలీ కార్మికుల 1వ మహాసభ తెలంగాణ హమాలీ కార్మికుల యూనియన్ సిఐటియు ఇబ్రహీంపట్నం మున్సిపల్ 1వ మహాసభ ఇబ్రహీంపట్నం పాషా నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరయ్య గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతు హమాలీ కార్మికులకు హెల్పర్ బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేయాలి, భవన నిర్మాణం కార్మికుల వాలే లేబర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు, రైస్ మిల్లు పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి బోనస్ 7000 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా 15 లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి మట్టి ఖర్చులకు 25000 వేలు ఇవ్వాలని, %జూట, వంట% సౌకర్యం కల్పించాలని, రెండు సంవత్సరాలకు ఒకసారి అగ్రిమెంట్ రూపంలో రేట్లు పెంచాలని, పర్మినెంట్ లారీలకు దిగుమతి టైమింగ్ సాయంత్రం ఆరు గంటల వరకు, సాయంత్రం 6 గంటలు దాటితే డబల్ రేటు ఇవ్వాలి, నైటు పని చేసేది లేదు, ప్రస్తుతం ధరలు అనుగుణంగా రేట్లు లోడింగ్ ఆన్ లోడింగ్ ఎగుమతి దిగుమతి 75 కిలోల బస్తాకు 10 రూపాయలు, 50 కీలోల బస్తాకు 7 రుపాయలు, 25 కిలోల బస్తాకు 6.50 పైసలు, హమాలీ కార్మికులు డ్రెస్ కోట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, హమాలీ కార్మికుల 1 వ మహాసభలో నూతన కమిటీ 10 మందితో ఏర్పాటు చేయడం జరిగింది, అధ్యక్షులు సిహెచ్ ఎల్లేశ, ప్రధాన కార్యదర్శి పి దుర్గయ్య, కోశాధికారి ఆర్, జంగయ్య, ఉపాధ్యక్షులు జి జంగయ్య, ఆర్,వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎ. శ్రీశైలం,టి. రామ్ రెడ్డి,ఎం జంగయ్య, ఆర్గనైజర్ బుగ్గరాములు, పండిత్ గార్లను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యెలామోని స్వప్న, మున్సిపల్ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ,గిరి, శంకరయ్య బిక్షపతి రమేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళాను విజయవంతం చేయండి

**మండల విద్యాశాఖ అధికారి ఎన్.అంజయ్య**



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 17)** చింతపల్లి మండల పరిధిలోని కురం పల్లి గ్రామం లో ఆగస్టు 18 సోమ వారం రోజున విద్య బోధన సా మాగ్రి ( టిఎల్ఎం) మేళా కార్యక్రమం నిర్వ హించబడు తుందని మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులకు సులభమైన రీతిలో విద్య బోధన అందించేం దుకు టీ ఎల్ ఎం విద్యా బోధన పరిక రాలను మండలం లోని ఆయా పాఠ శాలల నుండి ఉపాధ్యాయులు విద్యార్థులు తయారు చేసుకొని వచ్చి ఈ మేళాలో ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ టి ఎల్ ఎం మేళను రాష్ట్ర విద్యా విద్యా శాఖ నిధులు వెచ్చించి చేపడుతుం దన్నారు. ఈ ప్రదర్శనలోప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరై తయారుచేసి టిఎల్ఎం ను ప్రదర్శించాలన్నారు. హృదయం 9 గంటలకు ప్రారంభించబడుతుందన్నారు .ఈ మేళాకు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు విద్యార్థి హాజరై, విజయం చేయాలన్నారు.



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తుర్కగూడ గ్రామంలో శ్రావణమాసం చివరి ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఉరదేవతకు శివసత్తుల పూనకాలతో పోతురాజుల ఆటలతో విన్యాసాలతో డప్పు దరువులతో బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్, (ఆగస్టు 17)**

# ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



మర్రిగూడ-నేటి ప్రభాత సూర్య:
గౌడుల ఆరాధ్య దైవం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మర్రిగూడ మండలం ఖుదాబక్ష్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు బైక్ ర్యాలీ నిర్వహించి పాపన్న చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే బడుగుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్న అని, గ్రామాల్లో పాలకులు ఇష్టారాజ్యంగా పన్నులు వేస్తుంటే ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి పాలకులకు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. గెరిల్లా పోరాటంతో వరంగల్ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని అన్నారు. బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు చిరస్మరనీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర



మంలో మండల జై గౌడ్ సంఘం సభ్యులు వల్లపు కేశవులుగౌడ్, జమ్ముల వెంకటేష్ గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు మాధగోని స్వామి గౌడ్. ఉపాధ్యక్షులు. మిద్దె సురేష్ గౌడ్. కార్యదర్శి అయితగోని మల్లేష్ గౌడ్. గౌడ సంఘం పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.